కాలుష్యాన్ని పీలుస్తున్నాం!

ప్రతి రోజు రెండు సిగరేట్లు కాల్చినంతపాగ ఊపిరితిత్తుల్లోకి..

రోజు రోజుకు క్షీణిస్తున్న గాలి నాణ్యత

ఆందోళనకరంగా మారుతున్న నగరంలోని వాయు కాలుష్యం

ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాల్లోనే ఎక్కువ..

స్వీయ నియంత్రణతోనే కట్టడి సాధ్యమంటున్న నిపుణులు

సిటీబ్యూరో, ఫిబ్రవరి14, (నమస్తే తెలంగాణ): మనం రోజుకు రెండు సిగరేట్లు పీలుస్తున్నాం తెలుసా?! అదేంటీ.. మాకు సిగరేట్లాంటి పాడు అలవాటు లేదు కదా అనుకుంటున్నారా!! సిగరేటే తాగాల్సిన అవసరం లేదండీ... అంతటి హానికరమైన గాలిని పీల్చినా ఆమేర ప్రభావం ఉంటుంది. నగరంలో నానాటికీ పెరుగుతున్న వాయు కాలుష్యంతో ప్రాణ వాయువు వెంటే కాలుష్యభూతం కూడా మన ఊపిరి

తిత్తుల్లోకి వెళ్తోంది. ఆ భూతా న్ని లెక్కిస్తే రోజుకు రెండు సిగరేట్లు తాగినంత హానికరమట!.. ఇది ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ వెల్లడించిన ఆందోళనకరమైన వాస్తవం. గాలి నాణ్యత సూచిక ప్రకారం.. హైదరాబాద్ నగరంలోని జనాలు నిత్యం పీల్చుకునే గాలి రోజుకు 2.1 సిగరేట్లు తాగినంత సమానమట. అలా వారానికి 14.7 సిగరేట్లు... అంటే నెలకు 63 సిగరెట్ల పొగను మనం లోపలికి పంపుతున్నాం.

నగరంలో గాలి నాణ్యత రోజురోజుకీ క్షీణిస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇందుకు ప్రధాన కారణం వాహన కాలుష్యమని అందరికీ తెలిసిన వాస్తవమే. అయినప్పటికీ ట్రాఫిక్ జాంలతో ఆ భూతం మరింత బలపడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా గత కొన్ని సంవత్సరాలతో పోలిస్తే నగరంలో గాలి నాణ్యత పడిపోతుందనే కఠోర నిజాన్ని ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ స్పష్టం చేస్తుంది. శుక్రవారం సాయంత్రం ఇండెక్స్ నివేదికను పరిశీలించినప్పుడు ఆందోళనకరమైన అంకెలు కనిపించాయి. హైదరాబాద్ నగరంలో శుక్రవారం సాయంత్రం గాలి నాణ్యత సూచికలో పీఎం-10 (వెంట్రుకలో పదివేల వంతు పరిమాణంలో ఉండే కాలుష్యకారక రేణువులు) క్యూబిక్ మీటర్‌కు 124 మైక్రో గ్రామ్స్ ఉన్నాయి. సాధారణంగా వీటి స్థాయి 10-50 మధ్య ఉండాలి. వంద వరకు ఉంటే క్షీణత మోతాదులో ఉన్నట్లు. కానీ అందుకు రెండున్నర రెట్లకు పైగా ఉందంటే గాలి నాణ్యత ఏస్థాయిలో పడిపోయిందో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణలోని ఇతర ప్రాంతాలతో పోలిస్తే హైదరాబాద్ నగరంలో గాలి నాణ్యత 1.05 రెట్ల మేర ఘోరంగా ఉందని ఇండెక్స్ స్పష్టం చేసింది. ప్రాంతాలవారీగా చూస్తే... నగరంలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోనే గాలి నాణ్యత క్షీణించినట్టుగా స్పష్టమవుతోంది. ఈ క్రమంలో క్యూబిక్ మీటరుకు లెక్కించినప్పుడు... బంజారా హిల్స్ లో 129, విఠల్‌రావు నగర్‌లో 127, మాదాపూర్ లో 124, కోకాపేట్ ప్రాంతంలో 124 మైక్రోగ్రామ్స్ కాలు ష్య కణాలు ఉన్నట్లుగా వెల్లడైంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 82,45,304 వాహనాలు ఉండగా, అందులో 58,71,539 ద్విచక్ర వాహనాలు, 15 లక్షల కార్లు ఉన్నాయి. బంజారాహిల్స్, విఠల్‌రావు నగర్, కోకాపేట్, మాదాపూర్ ప్రాంతాల్లో ప్రైవేట్, తదితర కార్యాలయాలు అత్యధికంగా ఉండటం వల్ల గ్రేటర్‌లోని 50 శాతం వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. ఆ తీవ్రతనే గాలి కాలుష్యానికి దారి తీస్తుండటం జరుగుతోంది.

వాహన కాలుష్యమిలా...

ప్రాంతం	-	వాయు నాణ్యత సూచిక
బంజారా హిల్స్	-	129
విఠల్‌రావు నగర్	-	127
మాదాపూర్	-	124
కోకాపేట్	-	124

గాలి నాణ్యత సూచిక వివరాలిలా..

ఏడాది	-	గాలి నాణ్యత సూచిక	-	వ్యత్యాసం
2020	-	102	-	2శాతం పెరుగుదల
2021	-	104	-	0.96శాతం తగ్గుదల
2022	-	103	-	10శాతం తగ్గుదల
2023	-	93	-	9శాతం తగ్గుదల
2024	-	85	-	47శాతం పెరుగుదల
2025	-	125		

మెట్రో నగరాల వారీగా గాలి నాణ్యత సూచిక

మెట్రో నగరం	-	గాలి నాణ్యత సూచిక
ముంబై	-	148
అహ్మదాబాద్	-	139
కోల్‌కత్తా	-	134
పూణె	-	125
న్యూఢిల్లీ	-	120
బెంగుళూర్	-	119
హైదరాబాద్	-	111
చెన్నై	-	99

స్వీయ నియంత్రణే శ్రీరామరక్ష..

పెరుగుతున్న కాలుష్యానికి ప్రధాన కారకులు మానవులే. తాము కూర్చున్న చెట్టు ను తామే నరికే స్థాయిలో మనుగడ సాగిస్తున్నారు. అనవసర పనులకు, కొద్ది పాటి దూరాలకు సైతం మోటర్ వాహనాలు వినియోగిస్తున్నారు. ఆ విధంగా ఒకవైపు శరీరక శ్రమకు దూరంగా, కాలుష్యానికి దగ్గరవుతున్నారు. చెట్లను నరికి పెద్దపెద్ద భవనాలు నిర్మిస్తున్నారు. వనాలను నరికి నగరాలను తయారుచేస్తూ కాలుష్యాన్ని పెంచిపోషిస్తున్నారు. దీంతో పాటు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన హరితహారం కార్యక్రమాన్ని తాజా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నది. గతంలో ఏడాదికి కోట్లాది మొక్కలను నాటడాన్ని ఒక యజ్ఞంలా కొనసాగించారు. కానీ గత సంవత్సరకాలంగా ఆ స్ఫూర్తి కొరవడింది. ఈ నేపథ్యంలో కనీసం నగరవాసి ఈ భూతం నుంచి రక్షణ కల్పించేందుకు మాస్కులు ధరించడం, కార్లకు ఎయిర్ ఫిల్టర్లు పెట్టుకోవడం, అవసరమైతే తప్ప బయటికి రాకపోవడం, సాధ్యమైనంత వరకు వాహనాల్లో కాకుండా నడక మార్గాన్ని ఎంచుకోవడం వంటి స్వీయ నియంత్రణ చర్యలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

PUBLIC NOTICE

My clients D.Venkateshwar, D.Sanjay, D.Mahesh sons of Devaruppala Bheemaiah are the absolute owners of the land admeasuring Ac.3-10 gts in Sy.No.507/1 situated at Uppal Bhagath Village, Uppal Mandal, Medchal Malkajgiri District. During 2013 one Mr.M.Rami Reddy a retired employee of Revenue Dept., illegally managed and obtained Ownership Certificate and Succession Certificate in favour of P.Laxmi and Late P.Kumar by impersonation for the above subject land. In due course, M.Rami Reddy has obtained AGPA's from P.Laxmi and Late Kumar vide **Doc.Nos. 4406 / 2016, 4407/2016 and 4408/2016** and further M.Rami Reddy in turn claiming himself as Agreement Holder executed another Sale Deed bearing **Doc.No. 6884 / 2016** in favour of third party. All these transactions are illegal and treated as null and void.

Aggrieved by the above illegal acts, my clients have filed a Police Complaint on which Charge Sheet was filed vide CC No.1102/2023 and the investigation is in progress. My clients have also filed a Writ Petition WP No.1520/2023 against the above culprits. The Hon'ble High Court was while allowing the Writ Petition and was pleased to set aside the **impugned Ownership Certificate vide No.B/1518/13, dt.3.12.2013, and Succession Certificate 02.11.2016** which was issued illegally by the Thasildar Uppal Mandal.

In the above circumstances, the General Public are informed and cautioned not to do any transactions with regard to the subject land of Ac. 3-10 gts in Sy.No.507/1 of Uppal Bhagath Village.

C.V.SUDHEER, Advocate
H.No. 16-2-836/50, Madhava Nagar, Saidabad,
Hyderabad-500 059. Cell No.98493 45733.

ఒడిశా కేంద్రంగా గంజాయి రవాణా..

ఇద్దరు అరెస్ట్.. 15 కిలోలు స్వాధీనం

సిటీబ్యూరో, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): ఒడిశా నుంచి ఢిల్లీకి గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.3.75 లక్షల విలువ చేసే 15కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే....ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనోజ్, ధనుంజయ్‌లు.. మరికొందరితో కలిసి గంజాయి రవాణా చేస్తున్నారు. ఒడిశాలో తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, ఉత్తర్‌ప్రదేశ్, ఢిల్లీ , తదితర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. ఇందులో భాగంగా ఒడిశా నుంచి రైలు మార్గంలో ఢిల్లీకి గంజాయి రవాణా చేస్తుండగా సమాచారం అందుకున్న ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ బృందం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో మనోజ్, ధనుంజయ్‌ల వద్ద రూ.3.75లక్షల విలువ చేసే 15కిలోల గంజాయి లభించింది. దీంతో వారిద్దరిని అరెస్టు చేసి, గంజాయిని స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. తదుపరి విచారణ నిమిత్తం కేసును సికింద్రాబాద్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. ఈ దాడుల్లో ఎస్‌టీఎఫ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, పోలీసులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యపు డ్రైవింగ్.. ఒకరి మృతి

ఖైరతాబాద్, ఫిబ్రవరి 15 : అతివేగంతో వచ్చిన కారు ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతిచెందాడు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... బహదూర్ పురాకు చెందిన ఎండి నజీర్ (50) అల్వాల్ నుంచి జూబ్లీహిల్స్ వైపునకు బైక్‌పై వెళ్తున్నాడు. పంజాగుట్ట ఫ్లైఓవర్ వద్దకు రాగానే.. వెనక నుంచి అతివేగంగా, నిర్లక్ష్యంగా వచ్చిన కారు అతడిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు డ్రైవర్ అబ్దుల్ ఆరీఫ్‌ను అదుపులోకి తీసుకొని.. కారును సీజ్ చేశారు. నిందితుడు ఆరీఫ్ జూబ్లీహిల్స్‌లో ప్రైవేట్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద కారు బీభత్సం

బంజారాహిల్స్ : హైదరాబాద్ జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద బీఎం డబ్ల్యూ కారు బీభత్సం సృష్టించింది. అదుపుతప్పి పోలీస్ బూత్ దిమ్మెల్ని ఢీకొట్టడంతో కారు టైర్ పగిలి, ట్యాంక్ నుంచి ఆయిల్ లీకైయింది. మద్యం మత్తులో కారు డ్రైవింగ్ చేసి ఉంటాడని జూబ్లీహిల్స్ పోలీసులు అనుమానిస్తున్నారు. కారులోని ఎయిర్ బెలూన్స్ తెరుచుకోవడంతో డ్రైవర్ కారు దిగి పరారయ్యాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మార్చి 31లోపు బార్ అసోసియేషన్లకు ఎన్నికలు పూర్తి చేయాలి

బార్ కౌన్సిల్ కార్యదర్శి నాగలక్ష్మి వెల్లడి

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): బార్ అసోసియేషన్లకు ఎన్నికైన కమిటీల గడువును రెండేళ్లకు పొడగించాలనే సందిగ్ధతకు తెరపడింది. ఒక సంవత్సరం మాత్రమే కమిటీ గడువుంటుందని బార్ కౌన్సిల్ ప్రకటించింది. ప్రతి ఏడాది మార్చి 31లోపు తెలంగాణలోని అన్ని బార్ అసోసియేషన్లకు ఎన్నికలు పూర్తి చేయాలని బార్ కౌన్సిల్ కార్యదర్శి వి.నాగలక్ష్మి శనివారం ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణలోని అన్ని కోర్టులకు చెందిన బార్ అసోసియేషన్ల కమిటీ గడువును రెండేళ్లకు పెంచాలని బార్ కౌన్సిల్‌కు వచ్చిన వినతి పత్రాల్ని సమీక్షించింది. అదేవిధంగా హైకోర్టులో సైతం రిట్ పిటిషన్‌ను దాఖలు చేశారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం, ఈ నెల 13న బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి చర్చించింది. అనంతరం కౌన్సిల్ నిర్ణయం మేరకు ప్రతి ఏడాది మార్చి 31లోపు ఎన్నికలు పూర్తి చేయాలని అన్ని బార్ అసోసియేషన్లకు ఉత్తర్వులు జారీ చేసింది. బైలాస్ నం.9 ప్రకారం రెండు సంవత్సరాల వరకు కమిటీ గడువు విధించడం చట్ట వ్యతిరేకమవుతుందని, బార్ కౌన్సిల్ మోడల్ బైలాస్ రూల్ 21 (2) ప్రకారం కమిటీ గడువు ఒక్క సంవత్సరమేనని తేల్చి చెప్పింది.

నగరంలోని హిమాయత్ నగర్ ఫ్లైఓవర్ గోడలకు వేసి పెయింటింగ్ చిత్రాలు వాహనదారులను, పాదచారులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అక్కడి నుంచి వెళ్లే ప్రతి ఒక్కరూ ఆ చిత్రాలను చూస్తూ ఆనందానికి లోనవుతున్నారు.

ముగిసిన మస్తాన్‌సాయి పోలీస్ కస్టడీ

సిటీబ్యూరో, ఫిబ్రవరి 15 (నమస్తే తెలంగాణ): మహిళలు, యువతుల నగ్న వీడియోల చిత్రీకరణ, వేధింపుల కేసులో అరెస్ట్ అయిన మస్తాన్‌సాయి పోలీసు కస్టడీ శనివారంతో ముగిసింది. కోర్టు అనుమతితో ఈనెల 13 మధ్యాహ్నం 2గంటలకు చంచల్‌గూడ జైలు నుంచి కస్టడీలోకి తీసుకున్న నార్సింగి పోలీసులు.. నార్కోటిక్ అధికారి సమక్షంలో ఈనెల 14,15న రెండు రోజుల పాటు విచారించారు. అయితే విచారణలో నిందితుడు పోలీసులకు సహకరించలేదని సమాచారం. ఏ విషయాన్ని అయినా తాను న్యాయస్థానంలోనే చెబుతానని మొండికేసినట్లు పోలీసు వర్గాల ద్వారా తెలిసింది. కాగా.. శనివారంతో కస్టడీ ముగియడంతో పోలీసులు నిందితుడిని తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో నారాయణగూడలో మల్టీ ఇంటి గ్రేడ్ మార్కెట్ పనులను ప్రారంభించిన అప్పటి మంత్రి కేటీఆర్

ప్రారంభానికి నోచుకోని మల్టీ ఇంటి గ్రేడ్ మార్కెట్

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో నారాయణగూడలో మల్టీ ఇంటి గ్రేడ్ మార్కెట్ పనులను అప్పటి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అయితే.. భవనం పనులు పూర్తి అయినా ఇంకా ప్రారంభనానికి నోచుకోవడంలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా ఇంకా ప్రారంభించకపోవడంతో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించి భవనాన్ని ప్రారంభించి.. షాపులను కేటాయించాలని షాపుల యజమానులు కోరుతున్నారు.

నిర్మాణం పూర్తైన భవనం..

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ASTROLOGY

★**శ్రీ శివ పంచాక్షరీ పీఠం: శ్రీ రామశర్మ 40 సం॥** అనుభవం, విద్యా, వ్యాపారం, వివాహం, ఉద్యోగం, ఆరోగ్యం, ప్రేమవివాహం, రాజకీయం, రియల్ ఎస్టేట్ మొ॥ సమస్యలకు 100% పరిష్కారం. 7702139917. **NT-327474**

PEST CONTROL

★**ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK** 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. **NT-329208**

OLD AGE HOME

★**వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు,** లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. **NT-329032**

★**సుశీల్ ఫౌండేషన్ ఓల్డేజ్ హోం:** ఇంటి వాతావరణం, శాకాహార భోజనం, వ్యక్తిగత శ్రద్ధ, డాక్టర్, నర్స్, ఆయా, అటెండర్ సౌకర్యం. మియాపూర్, Hyd. 9030008981. **NT-339216**

TOURS & TRAVELS

★**మహా కుంభమేళా A/c స్లీపర్ బస్ Hyd.** నుంచి ప్రతి గురువారం బయలుదేరును & కాశీ, అయోధ్య, నైమిశారణ్యం, నేపాల్ యాత్రలు. Ph: 7032000178 - SKVM టూర్స్. **NT-338999**

WATER PROOFING

★**శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్,** సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. **NT-329018**

GOLD FINANCE

★**మీ బంగారం బ్యాంకుల్లోగానీ,** మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. **NT-326646**

HEALTH CARE

★**దీర్ఘకాలంగా ఇబ్బంది పెడుతున్న నడుము** నొప్పి, కీళ్ల నొప్పులు, థైరాయిడ్, PCOD & ఫ్యాటీ లివర్ సమస్యలకు సత్వర పరిష్కారం -ఆయుర్వేద పరిష్కారం. 9347019174. **NT-327034**

BUSINESS OFFER

★**పెట్టుబడి కావలెను: స్వీట్స్** మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌లో పెట్టుబడి పెట్టుటకు పార్టనర్స్ కావలెను. మంచి రిటర్న్స్ లభించును. Ph: 6309247558. **NT-330571**

PLOT FOR SALE

★**HMDA Open Plots @ Kothur, 3 Km.** to Banglore Highway. Farm Plots (3, 6, 9 Gunta) with Luxury Resort, Close to RRR, Near Tupran. Contact: 9908623214. **NT-327471**

★**ఆర్గానిక్ ఫార్మ్‌ల్యాండ్, నియర్** యాదగిరిగుట్ట for S.Y. 2,999/- available 5 గుంట, 10 గుంటలు 1/2 ఎకరా 1 ఎకరా మోర్ కాంటాక్ట్ డీటెయిల్స్... 6304274859. **NT-326649**

★**Srisailam Highway DTCP / Rera / Bank** Loan Fecelities Commercial / Residential 100 Feet Road Facing Ready to Construction Plots. Ph: 8247506883 / 6301885921. **NT-329085**

★**ఘట్‌కేసర్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద ఉన్న** ఔషాపూర్ వద్ద HMDA Plots గజం: 15,500/- రూ.లకే 80% లోన్‌తో కలవు. కొండమడుగులో HMDA Plots గజం: 11,999/- రూ.లకే. Ph: 9704695889. **NT-330555**

★**RERA/HMDA Approved Plots at** Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% bank loans. Ph. 98668 63345. **NT-326625**

★**శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీ, ఫాస్ట్‌గా** డెవలప్‌మెంట్ చెందుతున్న హైవే దగ్గర 8 లక్షలకే 200 గజాల ప్లాట్. సంప్ర॥ 9396882299. **NT-329051**

FLAT FOR SALE

★**ECIL: Flat for Sale 1BHK 1st** Floor, Near Radhika Theatre, Kamalanagar, Hyderabad. Ph: 9000005736. **NT-329047**

HOUSE FOR SALE

★**Kapra, AS Rao Nagar: 2BHK** W/F G+2 Indp House, Lift, Car Parking, Gated Community. 8121167009, 7207450169. **NT-329046**

★**Chinthal very Near to Highway,** Indep. House 260 yds., G+1, 3000 Sft. 1.8 Cr., Commercial Shop 150 Sft. @ Jeedimetla 12 Lac. Ph: 9490118609. **NT-329046**

WANTED

jobs Apply Now!

★**సొంత కారు ఉండి, HMDA & RERA &** అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. **NT-329207**

★**Wanted Marketing Associates/** Excutives/Telecallers for Sri Sai Suman Developers Earn Good income. 8247506883 / 6301885921. **NT-329086**

★**ఇస్మాయిల్‌ఖాన్‌పేట కంది దగ్గర హెచ్‌ఎండి,** రేరా అప్రూవల్ ఓపెన్ ప్లాట్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. మంచి ఇన్సెంటివ్స్ కలవు. Ph: 7095335588. **NT-329044**

★**Rs. 10,000/- PM శాలరీ, వాచ్‌మ్యాన్ Cum** సూపర్‌వైజర్ @ ఆమన్‌గల్ ఫంక్షన్ హాల్ కొరకు కావలెను (Hyd నుండి 60 కి.మీ.). ఇంటర్, 50 సం॥లోపు & రూమ్ వసతి. ఫోన్: 9441015605. **NT-329061**

★**Wanted Coupen Distribution** Boys in Hyderabad. Good Salary. Contact: 8074031652, 7780593096. **NT-329046**

★**వంటమనిషి కావలెను: 5గురు** కుటుంబ సభ్యులకు A.S.రావు నగర్. ఆకర్షణీయమైన జీతం. సంప్రదించండి: 8640040089. **NT-329046**

★**Required Female Staff: Tally,** MS Office and CRM. Experience: 2 to 3 years is Required with Fluency in English and Hindi at Domalaguda Office, Call Sai: 9849503288. **NT-43135**

★**క్లౌడ్ కిచెన్‌లో వంట చేయడానికి** ఆడమనిషి, టిఫిన్ సెంటర్‌లో టిఫిన్స్ చేయడానికి మాస్టర్ కావలెను. వయస్సు: 35 సం॥ లోపు. 7901211234. **NT-327031**

★**ఆయాలు కావలెను: జీతం: 18,560/-** PM (14,080/- చేతికి + 3,840/- PF + 640/- ESI). St. Aloysius High School, Chaitanyapuri. 9347624861. **NT-330570**

★**ఖైరతాబాద్‌లో దంపతుల కోసం ఇంట్లోనే** ఉంటూ వంటపని/ఇంటిపని చేసేందుకు ఏ బాదరబందీ లేని మహిళ కావలెను. జీతం: 15 వేలు+వసతి+భో॥ ఫ్రీ. Ph: 9391018972. **NT-329802**

WANTED TEACHERS

★**Voxpop International School @** Miyapur is hiring Qualified, Trained & Experienced Teachers for All Subjects from PP to X Grade with decent Salary. Graduates & Post Graduates with PPTC, B.Ed. & 5 yrs. Experience can Walk-in: PP & Primary: 1/03/2025 & 2/03/2025: 9 am-2 pm Middle & Higher: 8/03/2025 & 9/03/2025: 9 am-2 pm. Ph: 9701511567. **NT-327032**

WANTED SECURITY GUARDS

★**అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి** సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + Food + వసతి. స్టేషన్ (లేదా) గ్రామ సర్పంచ్ నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J. మూర్తి, 9849079995, 9848503670. **NT-327487**

MULTIPLE EARNINGS

★**Learn & Earn Training 4 Girls, Women, Boys,** Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672. **NT-327481**

CHANGE OF NAME

★**I, SYED AYAZ, W/o. Syed Farhan, R/o.** 16-2-835/48, H.No. 26-B, F.No. B4, Paramount Enclave, Near YM Convention, Saidabad, Hyderabad, Telangana-500 059. That My Mother Name in My Passport bearing No: K6425069 Recorded wrongly as SHAKILA SYED. That Now I have Changed My Mother Name as SYED SHAKILA PARVEEN. That in future My Mother New Name will be known as SYED SHAKILA PARVEEN for all My purposes. **NT-327033**

★**I, GUNDABOINA MANJULA, W/o. Nagapuri** Chandramouli, R/o. H.No. 1-45, Motlapally, Mogullapally, Jayashankar Bhupalpally-506 366, have Changed My Name to NAGAPURI LAXMIPRASANNA for all purposes. **NT-13261**

LOST

★**I, MADANU JOHNA, S/o. Madanu** Chinnappa, R/o. 3-146/4/32, Near Essar Petrol Pump, Venkatadri Nagar, Chengicharla, Medipally Mandal, Medchal-Malkajgiri District, Telangana. Lost My Original Indian Passport No: V1344009, while travelling. If found, please Cont: 8179021441. **NT-329106**

★**I, CHELARAM MALE, S/o. Dargaji, R/o.** H.No.15-4-165, Gowliguda Chaman, Osman Shahi, Hyd., T.S-500 012. My Passport Num: H8336820, File: HYDA00460810, I Lost My Original Passport, while I was travelling Afzalgunj to Nampally, I Searched for it in all possible places. But, I coudn't trace it out. Cell: 9848417319. **NT-329108**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

పంజాబ్ నేషనల్ బ్యాంక్ | జోనల్ శాస్త్ర హైదరాబాద్: 6-3-865, "మై హోమ్ జూపల్లి", అమీర్‌పేట, గ్రీన్ లాండ్స్, గ్రీన్ పార్క్ హోటల్ ఎదురుగా, హైదరాబాద్-500 016. ఫోన్: 040-29998839, ఇ-మెయిల్: zs8347@pnb.co.in

స్వాధీనతా ప్రకటన

స్థిరాస్తి కొరకు స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్3తో చదువబడే సెక్షన్ 13 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు తేది/ స్వీకరణ తేది నుండి **60 రోజులలో**గా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 20,02,45,836.51 (ఇరవై కోట్ల రెండు లక్షల నలభై ఐదు వేల ఎనిమిది వందల ముప్పై ఆరు రూపాయల యాభై ఒక్క పైసలు మాత్రమే)**లను తిరిగి చెల్లించాల్సిందిగా **రుణగ్రహీత మెస్సర్స్ శ్రీ లక్ష్మీ నరసింహ వేర్‌హౌసింగ్, భాగస్వాములు: 1) శ్రీ పతి రవీంద్ర కుమార్, తండ్రి:** వెంకట నరసింహులు, మొబైల్: 9949805405, **1) శ్రీమతి పి.సుమలత**, మొబైల్: 7396714888, **అందరి నివాసం:** ఇం.నెం. 2-2-185/56/D/9, సోమసుందర్ నగర్, అంబర్‌పేట్, హైదరాబాద్-500 013లను కోరుతూ **27-11-2024 తేదీగల డిమాండ్ నోటీస్** జారీ చేయడం జరిగింది. రుణగ్రహీత సదరు మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత, సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13లోని సబ్-సెక్షన్(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు **11 ఫిబ్రవరి, 2025**న దిగువ వివరించబడిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతకు /హామీదారుకు/తనఖాదారుకు తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించు ఏవేని లావాదేవీలు **31-01-2025** నాటికి **రూ. 20,71,58,186.68 (ఇరవై కోట్ల డెబ్బై ఒక్క లక్షల యాభై ఎనిమిది వేల ఒక వంద ఎనభై ఆరు రూపాయల అరవై ఎనిమిది పైసలు మాత్రమే)**లను వడ్డీ మరియు ఇతర చార్జీలు కలిపి సదరు మొత్తం కొరకు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** యొక్క చార్జ్‌కు లోబడి జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తుల వివరణ

క్ర.సం.: 1: **సెక్యూరిటీ:** మెస్సర్స్ శ్రీ లక్ష్మీ నరసింహ వేర్‌హౌసింగ్ పేరున తెలంగాణ, జోగులాంబ గద్వాల్ జిల్లా, గద్వాల్ మండలం, పూడూరు శివారు గ్రామంలో సర్వే నెం. 48, 49, 50/A, 50/KA, 50/KHA, 61/KA, 64/KA, 65, 66, 68 మరియు 69లలో ఉన్న విస్తీర్ణం ఎకరాలు 28-31 గుంటల భూమి, ఖాళీ భూమి విస్తీర్ణం ఎకరాలు 15-02 గుంటలు మరియు భూమి విస్తీర్ణం ఎకరాలు 13-29 గుంటలపై నిర్మించబడిన వేర్‌హౌస్ యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** బావి మరియు రమణ భూమి, **దక్షిణం:** దాసరి కృష్ణ మరియు నరసిములు భూమి మరియు రోడ్ (పొజిషన్ ప్రకారం), **తూర్పు:** మునిచంద్రారెడ్డి, జె.ఉమేష్ మరియు ఇతరుల భూమి, **పడమర:** రైల్వేట్రాక్.

సంబంధించిన పత్రాల జాబితా మెస్సర్స్ శ్రీ లక్ష్మీ నరసింహ వేర్‌హౌసింగ్ వారి వేర్‌హౌస్ యజమానికి సంబంధించిన ఆస్తి

1) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 6464/2010, తేది: 21-08-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
2) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 6465/2010, తేది: 21-08-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
3) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 6466/2010, తేది: 21-08-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
4) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 8856/2010, తేది: 23-11-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
5) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 8857/2010, తేది: 23-11-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
6) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 8859/2010, తేది: 23-11-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
7) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 8860/2010, తేది: 23-11-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
8) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 8861/2010, తేది: 23-11-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
9) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 9067/2010, తేది: 03-12-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
10) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 9071/2010, తేది: 03-12-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
11) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 9072/2010, తేది: 03-12-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
12) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 9448/2010, తేది: 03-12-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
13) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 517/2011, తేది: 28-01-2012, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
14) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 7350/2012, తేది: 01-09-2012, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
15) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 13221/2018, తేది: 14-09-2018, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.

క్ర.సం.: 2: **సెక్యూరిటీ:** శ్రీమతి పి.సుమలత, యజమాని తెలంగాణ, జోగులాంబ గద్వాల్ జిల్లా, గద్వాల్ టౌన్, గద్వాల్ మున్సిపాలిటీ ఏరియా, లింగంబాగ్ కాలనీ వద్ద ఉన్న సర్వే నెం.లు 696, 697, 693, 695/A, 699/A, 701/A, 698/1 & 698/2లలో ఉన్న విస్తీర్ణం 288.80 చ.గజాల ప్లాట్ నెం. 135పై 3378.50 చ.అడుగుల బిల్టప్ ఏరియాతో ఇ.నెం. 7-10-135 భూమి మరియు భవనం యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** 10' మీటర్ల వెడల్పు రోడ్, **దక్షిణం:** ఖాళీ ప్లాట్ నెం. 144, **తూర్పు:** ఇం.నెం. 7-10-135/A, **పడమర:** ఖాళీ ప్లాట్ నెం. 134.

పి.సుమలత యాజమాన్యంలోని నివాస గృహానికి సంబంధించిన పత్రాల జాబితా

1) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 8606/2019, తేది: 15-05-2019, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.
2) ఒరిజినల్ సేల్ డీడ్ నెం. 9193/2010, తేది: 10-12-2010, SRO గద్వాల్, జోగులాంబ-గద్వాల్ జిల్లా.

తేది: 11-02-2025
ప్రదేశం: హైదరాబాద్

సం/- చీఫ్ మేనేజర్/అధీకృత అధికారి,
పంజాబ్ నేషనల్ బ్యాంక్, హైదరాబాద్.